క్లుప్తంగా

ఆపరేటర్‌పై చర్యలు తీసుకుంటాం

కొత్తపల్లి: కొత్తపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్ కృష్ణారెడ్డిపై శాఖపరమైన చర్యలు తీసకుంటామని కొత్తపల్లి విద్యుత్ ఏఈ బాల్‌రాజ్ సోమవారం తెలిపారు. ఆదివారం సాయంత్రం ఈ ఆపరేటర్ తప్పిదం వల్ల లైన్‌మెన్ మోహిన్ విద్యుత్ షాక్ తగిలి త్రుటిలో ప్రాణాలు కాపాడుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఏఈ స్పందిస్తూ డబుల్ ఎల్‌సీ ఇచ్చిన ఆపరేటర్ ఒక ఎల్‌సీ రిటర్ చేసినా వెంటనే విద్యుత్ సరఫరా కొనసాగించడంతో విద్యుత్ షాక్ తగిలిందన్నారు. ఆపరేటర్‌పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు ఇస్తూ, ఇక్కడి నుంచి బదిలీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

యువకుల స్వచ్ఛభారత్



మరికల్: స్వామి వివేకానంద జయంతోత్సవాల సందర్భంగా మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో, రహదారులను శుభ్రం చేశారు. యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ యువజన వారోత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు యువకులకు క్రీడాపోటీలతో పాటు మహిళలకు ముగ్గులు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో యువక మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్షీరాలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



కృష్ణా: మండల కేంద్రంలోని శ్రీ క్షీరాలింగేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారికి అలంకారం, క్షీరాభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హిందుపూర్ వెంకన్నగౌడ్ ఇంటి నుంచి కలశం, స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. సాయంత్రం ప్రభోత్సవం వందలాది మంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి అఖండ జ్యోతి అందజేత



ఊట్కూరు: మండల కేంద్రంలోని గోశాల ఆంజనేయ స్వామి దేవాలయంలో సంక్రాంతి భోగి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎం లలితమ్మలక్ష్మారెడ్డి దంపతులు దేవాలయానికి అఖండజ్యోతి పాత్రను అందించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ట్రాక్టర్ రివర్స్ పోటీలు



నర్వ: సంక్రాంతి సంబరాల్లో భాగంగా లంకాల్ గ్రామంలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 69 ట్రాక్టర్లు, డ్రైవర్లు పోటీలో పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డారు. ఇందులో ప్రథమ బహుమతి విజేత వీరపట్నం వెంకటేష్‌కు 5 తులాల వెండి, ద్వితీయ బహుమతి విజేత దుప్పల్లి వెంకటేష్ 4 తులాల వెండి, మూడో బహుమతి విజేతకు పల్లెగడ్డ రవికి 3 తులాలు వెండిని బహుమతిగా అందజేశారు. దాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్యసాగర్ బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కోట్ల శ్రీనువాసులు, పాండుపాల్గొన్నారు.



మక్తల్‌లో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న అక్కాచెల్లెళ్లు



మాద్వార్‌లో గాలిపటాలను ఎగరవేస్తున్న చిన్నారులు



సంగంబండలో ముగ్గువేస్తున్న మహిళలు



మందిపల్లిలో భోగి మంటలు వేసుకున్న గ్రామస్తులు

ఘనంగా భోగి సంబరాలు

- ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బెమ్మలు
- డూ డూ బసవన్నల ఆటపాటలు



మక్తల్‌లో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళ

సాక్షి, నెట్‌వర్క్: మూడు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి వేడుకల్లో భాగంగా జిల్లా ప్రజలు తొలిరోజు భోగి పండగ సోమవారం ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామునే ఇంటి ముంగిళ్లలో కళ్లాపి చల్లి చక్కటి ముగ్గులు వేసి రంగులు అద్దారు. పండగ విశిష్టతతో పాటు వివిధ రకాల అంశాలను జోడిస్తూ రంగోళి వేశారు. భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. దేవాలయాలను దర్శించుకున్నారు. ఇంట్లో నువ్వుల రొట్టెలు, పిండి వంటలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు, యువత గాలిపటాలు ఎగరవేశారు. సాయంత్రం వేళలో చిన్నారులపై రేగి పండ్లు పోసి పెద్దలు ఆశీర్వదించారు.

ఆకట్టుకున్న రంగవళ్లులు..

మహిళలు ఇంటి ముంగిళ్లలో పోటాపోటీగా రంగుల ముగ్గులు వేశారు. యువత, చిన్నారులు కలిసి పండుగ విశిష్టతను తెలిపే రంగోళి ఎంతో ఆకట్టుకున్నాయి. రకరకాల ముగ్గులు వేసి యువత ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు.

- మకర సంక్రాంతి సందర్భంగా సోమవారం మక్తల్ పట్టణంలో భోగి ఉత్సవాల్లో భాగంగా ఇళ్ల ముందు అందమైన ముగ్గులు, గొబ్బెమ్మలు, రేగి పండ్లు, నువ్వులతో అలంకరించారు. మహిళలు ప్రత్యేకమైన నువ్వులతో రొట్టెలు, పిండివంటల్లో నిమగ్నమయ్యారు. చిన్నారులు గాలిపటాలను ఎగరవేస్తూ సరదాగా పండగ వేడుకలు నిర్వహించారు. మండలంలోని మాద్వార్, సంగంబండ, అనుగొండ, లింగంపల్లి, జక్లేర్, మంథన్‌గోడ్, గుడిగండ్ల, కాచ్‌వార్, కర్ని గ్రామాలతో పాటు గ్రామాల్లో మకర సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండగకు ఇళ్ల ముందు గంగిరెద్దులు ఆటపాటలతో సందడి చేశారు. మక్తల్ మండలంలోని వల్లభాపురం పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకొని పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేశారు.



ఓల్డ్ బస్టాండ్ ఏరియాలో ముగ్గులు వేస్తున్న యువతులు



శాతవాహన కాలనీలో ముగ్గులు వేస్తున్న యువతులు

- మరికల్ మండలంలో భోగి సందర్భంగా ఇళ్ల ముందు రంగు, రంగుల ముగ్గులు వేశారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా భోగి సంబరాలను నిర్వహించారు.

పల్లెల్లో భోగి వేడుకలు

- ధన్వాడ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లికలు వేశారు. తల్లిదండ్రులు చిన్నారుల తలపై రేగిపండ్లతో అభిషేకం చేశారు. గాలిపటలు ఎగురవేశారు.
- దామరగిద్ద మండలంలో మకర సంక్రాంతి మొదటి రోజు భోగి పండగ సందర్భంగా ఇళ్ల ముందు అందమైన ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మరికల్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



టీచర్స్ కాలనీలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



హన్మన్‌పల్లిలో రేగిపండ్లతో చిన్నారులకు అభిషేకం చేస్తున్న కుటుంబసభ్యులు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బీకేఎస్ నాయకుడు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నిర్వహుకులు

సాక్షి, నెట్‌వర్క్: యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని, దీంతో ఆరోగ్యంగా జీవించడానికి అవకాశం ఉంటుందని వక్తలు తెలిపారు. నారాయణపేట మండలంలో కోటకొండలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడాపోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని అందిస్తాయన్నారు. పోటీలు స్నేహ సంబంధాల పెంపొందిస్తాయన్నారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బలరాం, బాలప్ప, దస్తప్ప, భాను, మోహన్, సాయిబాబా, మల్లేష్, రవి పాల్గొన్నారు.

- దామరగిద్ద మండలంలోని ఉడ్మల్‌గిద్దలో సంక్రాంతి క్రీడలు కొనసాగుతున్నాయి. యువకులు అశోక్ యాదవ్, రమేష్‌ల ఆధ్వర్యంలో బీకేఎస్ సీనియర్ నాయకుడు బాల్‌చందర్‌రెడ్డి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమని బాల్‌చందర్ రెడ్డి తెలిపారు. మొదటి బహుమతు రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు మల్కప్ప, అంజి, వెంకటేష్, నర్సింహులు, మొగులప్ప పాల్గొన్నారు.
- మరికల్ మండలంలోని అప్పంపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భంగా అప్పంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి రూ.5,116, రెండో బహుమతి రూ.3,116 అందజేస్తామని నిర్వాహుకులు తిరుపతయ్య తెలిపారు. కార్యక్రమంలో గంగధర్, నరేందర్, శివశంకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మహిపాల్, హరీష్, అనిల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



పగిడిమారిలో బహుమతులు అందిస్తున్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని పగిడిమారి గ్రామంలో సంక్రాంత్రి సందర్భంగా మూడు రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. మొదటి బహుమతి అమీన్‌పూర్ జట్టుకు, రెండో బహుమతి మెమోంటోలను శివాజీ బృందానికి అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధార్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, అశోక్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోస్గి రూరల్: నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. గుండుమాల్ గ్రామానికి చెందిన వెంకట్రాములు సోమవారం తెల్లవారుజామున గుండుమాల్ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని పోలీసులకు సమాచారం అందింది. వాగు సమీపంలో ఇసుక ట్రాక్టర్‌ను పరిశీలించారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు ట్రాక్టర్‌ను తరలించారు. యజమాని వెంకట్రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక టిప్పర్ సీజ్



కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ శివారు నుంచి కర్ణాటకలోని యాద్గీర్ పట్టణానికి ఇసుకతో వెళ్తున్న టిప్పర్‌ను సోమవారం కృష్ణా ఎస్ఐ ఎండీ నవీద్ సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



ఊట్కూర్: ఊట్కూర్‌లో శ్రీ గోశాల ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సంకాంత్రి పండగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. మొదటి బహుమతి కుంటిమారి అర్చన, ద్వితీయ బహుమతి కోరి శివాని, తృతీయ బహుమతి హారిక బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణరెడ్డి, యం. మణెమ్మ, సింగల్‌విండో అధ్యక్షుడు యం.బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ అమలు చేయాలి



ఆర్టిజన్‌ల సమస్యలు తీర్చాలని కొత్తపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో నిరసన

కొత్తపల్లి: తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కాంల్లో ఉన్న 20వేల మంది ఆర్టిజన్‌లను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని టీవీఏసీ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరి కే శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని సబ్‌స్టేషన్‌ను వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్వర్షన్ సాధన కోసం ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఆర్టిజన్‌లకు ఫిబ్రవరి 20న చలో విద్యుత్ సౌధలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్టిజన్‌లు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, నాగభూషన్, మహేష్‌గౌడ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట రూరల్: ప్రయాణికులు ఒకచోట నుంచి మరో చోటికి ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. సంక్రాంతి పండగ సందర్భంగా బస్టాండ్‌లో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉందని, సోమవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు, అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైఎస్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బ్యాగులు, విలువైన బంగారు వస్తువులు, సెల్‌ఫోన్లు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని కోరారు.

నూతన మార్కెట్ విధానాలను వెనక్కి తీసుకోవాలి

మద్దూరు: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నూతన మార్కెట్ విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ సోమవారం మద్దూరు అంబేడ్కర్ విగ్రహం ఎదుట అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినా రైతు నూతన మార్కెట్ విధానం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇందుకు నిరసనగా కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండా నర్సింహులు, మండలాధ్యక్షుడు ఊషప్ప, నాయకులు వెంకటయ్య, నర్సింహులు, సాయప్ప, రాములు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడి జయంతి

ఊట్కూరు: ఊట్కూరులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు ఎల్కోటి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యా, వైద్య, తదితర సేవా కార్యక్రమాలను నిర్వస్తున్నామని తెలిపారు. లయన్స్ క్లబ్ సుమారు 200 దేశాలలో సేవలందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, వసంత్‌కుమార్, రమేష్‌బాబు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూరులో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడి జయంతిలో పాల్గొన్న నాయకులు

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌టీఓ అధికారులు

కృష్ణా: ప్రయాణికులు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ హెచ్ ప్రవీన్‌కుమార్ సూచించారు. సోమవారం మండల సరిహద్దులోని చెక్‌పోస్టులో వాహనాలను తనిఖీ చేసి, ప్రయాణికులకు పలు సూచనలు అందించారు. ప్రయాణికులు సీట్‌బెల్టు, హెల్మెట్ దరించాలని, నియమిత వేగంతో ప్రయాణించాలన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో ఆర్‌టీఓ అధికారులు శరత్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ధన్వాడ: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ శిఖర నిర్మాణానికి ధన్వాడకు చెందిన చెట్టుకింది ఆంజనేయులు రూ.లక్ష విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా విరాళం ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉమేష్, సత్యనారాయణగౌడ్, గోవర్ధగౌడ్, బాలకృష్ణయ్య, శివాజీ, రమేష్, పూజారి నర్సింహులు పాల్గొన్నారు.



నగదును అందజేస్తున్న చెట్టుకింది ఆంజనేయులు

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విన్యాసాలు



నారాయణపేట రూరల్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కొల్లంపల్లిలో సోమవారం విన్యాసాలు చేశారు. శాఖ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం సేవక్ కార్యకర్తలు చేసిన దండ, యుద్ధ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సంఘం విశిష్టత, కార్యక్రమాలను తెలిపారు. చిన్నతనం నుంచే ఆర్ఎస్ఎస్‌లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో మల్లేష్, రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.